# సాగిలపడి / సాష్టాంగ నమస్కారము

**మూలవాక్యము:మత్తయి 26:39:- కొంత దూరము వెళ్లి, సాగిలపడి- నా తండ్రి, సాధ్యమైతే ఈ గిన్నె నా యొద్ద నుండి తొలగి పోనిమ్ము, అయినను నా యిష్టప్రకారము కాదు నీచిత్తప్రకారమే కానిమ్మని ప్రార్థించెను.**

ఎదుటి వారిని మన కంటే గొప్పవారిగా ఎంచి, ఒక వేళ వారు మనకంటె తక్కువ స్థాయి, స్థితి కలిగిన వారైనప్పటికి తగ్గింపును కనుపరచుటకును, దేవుని నీతిని, చిత్తమును నెరవేర్చుటకును నేలమట్టుకు తగ్గించుకునే స్వభావము కలిగిన వారు సాగిలపడి... సాష్టాంగ నమస్కారము చేయుట పరిశుద్ధగ్రంధములో చూస్తున్నాము.

**ఎవరికి సాగిలపడాలి:**

**1. దేవునికి/ క్రీస్తుకు సాగిలపడుట:**

1.కీర్తన 29:2 యెహోవా నామమునకు చెందవలసిన ప్రభావమును ఆయనకు ఆరోపించుడి. ప్రతిష్ఠితములగు ఆభరణములను ధరించుకొని ఆయన యెదుట **సాగిలపడుడి.**

2. మత్తయి 2:11 తల్లియైన మరియను **ఆ శిశువును చూచి, సాగిలపడి,** ఆయనను పూజించి, తమ పెట్టెలు విప్పి, బంగారమును సాంబ్రాణిని బోళమును కానుకలుగా ఆయనకు సమర్పించిరి.

**పరిశుద్ధ గ్రంధంలో ఎవరు/ ఎందుకు, దేవునికి సాగిలపడినారు:**

**1. అబ్రహాము - ఆశీర్వాదము కొరకు - ఆది 17:17**

**2.అబ్రహాము సేవకుడు - ప్రార్ధనకు దేవుడు జవాబిచ్చినందుకు - ఆది 24:52**

**3.మోషే, అహరోనులు - ఇశ్రాయేలు సర్వసమాజమునకు కీడుకలుగకుండునట్లు - సంఖ్యా 16:22,45**

**4. యెహెజ్కేలు ప్రవక్త- దేవుని స్వరూపము చూచి - యెహెజ్కేలు 1:28,44:4**

**5. రక్తస్రావము రోగము గల స్త్రీ - భయము కలిగి కృతజ్ఞతతో - లూకా 8:46**

**6. అవిశ్వాసి - పాపిని అని గ్రహించి - 1కొరింథీ 14:24,25**

**7.ఇరువది నలుగురు పెద్దలు- దేవునిని ఆరాధిస్తూ - ప్రకటన 4:10,11, 5:14**

**8. నాలుగు జీవులు-దేవునిని ఆరాధిస్తూ - ప్రకటన 19:4**

**ఎలా సాగిలపడాలి:**

1. కీర్తన 95:7 రండి **నమస్కారము చేసి సాగిలపడుదము** మనలను సృజించిన యెహోవా సన్నిధిని మోకరించుదము. నేడు మీరు ఆయన మాట నంగీకరించిన యెడల ఎంత మేలు.

2. కీర్తన 29:2 యెహోవా నామమునకు చెందవలసిన ప్రభావమును ఆయనకు ఆరోపించుడి. ప్రతిష్ఠితములగు ఆభరణములను ధరించుకొని ఆయన యెదుట **సాగిలపడుడి.**

3. యిర్మీయా 3:25 సిగ్గునొందిన వారమై **సాగిలపడుదము రండి,** మనము కనబడకుండ అవమానము మనలను మరుగు చేయును గాక; మన దేవుడైన యెహోవా మాట వినక మనమును మన పితరులును మన బాల్యము నుండి నేటి వరకు మన దేవుడైన యెహోవాకు విరోధముగా పాపము చేసిన వారము.

**ఎక్కడ సాగిలపడాలి:**

1. కీర్తన 99:5 మన దేవుడైన యెహోవాను ఘనపరుచుడి. **ఆయన పాదపీఠము ఎదుట సాగిలపడుడి** ఆయన పరిశుద్ధుడు.

**మనుష్యులు దూతలకు, సాగిలపడినవారు:**

1. **యెహోషువ -తమ సేనకు సహాయము చేయవచ్చినందుకు** - యెహోషువ 5:14
2. **లోతు - దూతలను తన ఇంటికి ఆతిధ్యము కొరకు ఆహ్వానించుటకు**- ఆది 19:1.

**మనుష్యులు, మనుష్యులకు/ ఎందుకు సాగిలపడినారు:**

1. **అబ్రాహాము- స్మశానభూమి కొరకు** - ఆది 23:7,12
2. **యాకోబు కుమారులు - ప్రాణభయముతో** - ఆది 50:18
3. **మోషే అహరోనులు- ఇశ్రాయేలీయుల సర్వసమాజమునకు సాగిలపడుట**- సంఖ్యా 14:5, 16:4
4. **రూతు - బోయజు కటాక్షము చూపినందుకు** - రూతు 2:10
5. **అబీగయిలు - దావీదు ఇచ్చిన వివాహ ఆహ్వానాన్ని మన్నించి**- 1సమూ 25:41
6. **రాణియైన బత్షెబ-తనకుమారుడైన సొలొమోనుని రాజుగా నియమించుమని అడుగుట కొరకు** - 1రాజు 1:16
7. **దావీదు - తనకు ఆపద కలుగును అనే సమాచారము తెలియజేసినందుకు** - 1సమూ 20:41

**ఎవరికి/ దేనికి సాగిలపడకూడదు**

**1. విగ్రహములకు సాగిలపడకూడదు:**

నిర్గమ 20:4 పైన ఆకాశమందే గాని క్రింది భూమి యందేగాని భూమి క్రింద నీళ్లయందే గాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు.

**అ) విగ్రహమునకు సాగిలపడుట:**

యెషయా 44:17 దానిలో మిగిలిన భాగముతో తనకు దేవతాగానున్న **విగ్రహమును** చేయించుకొనును. దాని యెదుట సాగిలపడుచు నమస్కారము చేయుచు నీవే నా దేవుడవు నన్ను రక్షింపుమని ప్రార్థించును.

**ఆ). సాగిలపడుటకు రాతి రూపములు నిలుపకూడదు:**

లేవి 26:1 మీరు విగ్రహములను చేసికొనకూడదు. చెక్కిన ప్రతిమను గాని బొమ్మను గాని నిలువపెట్టకూడదు. మీరు **సాగిలపడుటకు ఏదొక రూపముగా చెక్కబడిన రాతిని మీ దేశములో నిలుపకూడదు.** నేను మీ దేవుడైన యెహోవాను.

నిర్గమ 20:4 పైన ఆకాశమందే గాని క్రింది భూమి యందేగాని భూమి క్రింద నీళ్లయందే గాని యుండు దేని రూపమునయినను విగ్రహమునయినను నీవు చేసికొనకూడదు; వాటికి **సాగిలపడకూడదు వాటిని పూజింపకూడదు.**

**2. దూడకు సాగిలపడకూడదు:**

నిర్గమ 32:8 నేను వారికి నియమించిన త్రోవ నుండి త్వరగా తొలగిపోయి తమ కొరకు పోతపోసిన **దూడను చేసికొని దానికి సాగిలపడి** బలి నర్పించి ఓయి ఇశ్రాయేలూ, ఐగుప్తు దేశము నుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అని చెప్పుకొనిరనెను.

**సాతాను సాగిలపడుమని క్రీస్తునే ప్రలోభపెట్టి భంగపడుట:**

మత్తయి 4:9,10 **నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా యేసు వానితో సాతానా, పొమ్ము** ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయన మాత్రము సేవింపవలెను అని

వ్రాయబడియున్నదనెను.

దేవుడు పరలోకమందు నివసించువాడు. ఆయనకు సాగిలపడితే నిన్ను పరలోకానికి చేర్చుకుంటాడు. సాతానునికి(విగ్రహములు) వాని దూతలకు, వాని సంబంధికులకు నిత్య నరకము సిద్ధపరచబడియున్నది. సాతానుకు సాగిలపడితే నిత్యనరకములో అగ్నిగుండములో పడవేయబడతారు.

దేవునికి సాగిలపడి పరలోకం చేరుకుందామా? సాతానుకు సాగిలపడి నిత్యనరకము చేరుకుందామా? ఒక మంచి నిర్ణయము తీసుకోవడానికి సిద్ధపడుదాం. అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ..
................................ఆమేన్